తుది సన్నద్ధత ఇదీ!

సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ మే 28న జరుగనుంది. పరీక్ష ఎలా ఉంటుందోననే విషయంలో అభ్యర్థులకు ఉత్కంఠ, కొంత బెరుకు ఉండటం సహజమే. ఇప్పటివరకూ కొనసాగుతున్న సన్నద్ధతకు 'తుది అంకం' లాంటి చివరి ఈ పది రోజులు ఎంతో ముఖ్యం. ఎందుకంటే ఈ సమయంలో చేసే పునశ్చరణ (రివిజన్) జయాపజయాలను నిర్ణయించగలదు!

గత ఏడాది కంటే ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సివిల్స్ అభ్యర్థుల సంఖ్య పెరిగింది. కొవిడ్ అనంతర పరిస్థితులను గమనిస్తే ఎక్కువ మంది అభ్యర్థులు పరీక్షపై శ్రద్ధపెడుతూ తయారవుతున్నారు. దీంతో ఎక్కువ పోటీ నిశ్చయం. ఖాళీల సంఖ్య గత ఏడాది కంటే పెరిగింది. ఇప్పుడు ఖాళీల సంఖ్య 1105. గతంతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అంటే మెయిన్స్‌కు ఎంపికయ్యే అభ్యర్థులు 14,000 మందివరకూ ఉంటారు. ఇప్పుడు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఇది సానుకూలాంశమే.

తెలుగు రాష్ట్రాల్లో గ్రూప్-1, ఇతర పరీక్షల కారణంగా సివిల్స్‌పై దృష్టి పెట్టి రాసే అభ్యర్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. గత ఏడాది 80,707 మంది అభ్యర్థులు దరఖాస్తు చేస్తే.. 41,909 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఎక్కువమంది విద్యార్థులు రాష్ట్ర సర్వీస్ పరీక్షలకు తయారవుతుండటం వల్ల ఈ ఏడాది ఈ సంఖ్య తగ్గనుంది.

సన్నద్ధతకు వ్యూహం

■ **సిలబస్ మరోసారి:** ఇప్పటివరకూ సిలబస్‌ను ఎన్నోసార్లు చదివుంటారు. అయినాసరే మరోసారి నిశితంగా గమనించాలి. ఏవైనా అంశాలను మర్చిపోయినట్లయితే.. ఆ సబ్జెక్టుకు సంబంధించిన వర్తమానాంశాలను ప్రాథమికాంశాలతో అనుసంధానించి గుర్తుంచుకోవాలి.

■ **మానసికంగా అంచనా:** అడగడానికి అవకాశం ఉండే అంశాలను మానసికంగా అంచనా వేసుకోవాలి. గత రెండు, మూడేళ్లుగా ఏ అంశాల నుంచి ఎన్ని ప్రశ్నలు వచ్చాయనేది పట్టిక రూపంలో వేసుకోవచ్చు. మీ అంచనా కచ్చితంగా ఉండాలనేమీ లేదు. ఇది మీ సన్నద్ధతకు ఒక స్పష్టతను తీసుకొస్తుంది. చివరి నిమిషంలో అవసరమైన మార్పులూ, చేర్పులూ చేసుకోవచ్చు.

■ **కీలక అంశాల్లో ఏమైనా మిగిలుంటే:** సిలబస్‌లోని ప్రధాన భాగాలన్నింటినీ మీరు చదివుండొచ్చు. విడిచిపెట్టిన భాగాలు ఏమైనా ఉన్నాయేమో పరిశీలించుకుని.. వాటిని వెంటనే చదివేయాలి.

■ **వర్తమానాంశాల సన్నద్ధత:** వర్తమానాంశాల సన్నద్ధతను మీరు ఇప్పటికే పూర్తిచేసి ఉండొచ్చు. వాటిల్లో అతి ముఖ్యమైనవాటిని గుర్తించాలి. అన్నీ ముఖ్యమైన వాటిలానే కనిపించొచ్చు. అయితే మీరు సివిల్స్‌కు సన్నద్ధమవుతున్నారనే విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. ప్రజాసేవ చేయాలనే ఆసక్తి, దృక్పథం ఉన్నవాళ్లను ఎంపికచేయడమే ఈ పరీక్ష ఉద్దేశం. ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని.. ప్రజా ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలను గుర్తించండి. ఉదాహరణకు 'మన్‌కీ బాత్'లో ప్రధానమంత్రి ప్రస్తావించిన అంశాల నుంచి కూడా ప్రశ్నలు అడగొచ్చు.

■ **సంక్షేమ మంత్రిత్వశాఖల వెబ్‌సైట్లు:** ప్రభుత్వ మంత్రిత్వ శాఖలన్నీ ముఖ్యమైనవే.. వీటిలో సంక్షేమ మంత్రిత్వశాఖలు అత్యంత కీలకమైనవి. అన్ని సంక్షేమ పథకాల గురించీ తెలుసుకోవాలి. వాటిల్లో అతి ముఖ్యమైనవాటిని గుర్తించి వాటికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలి. ఇలాంటప్పుడు '5 డబ్ల్యూ'ల ఫార్ములాను పాటించాలి (what, why, who, when, where) ప్రభుత్వ పథకం ఏమిటి? దీన్ని ఎందుకు ప్రారంభించారు? లబ్ధిదారులు ఎవరు? దాన్ని అమలుచేసే బాధ్యత ఎవరిది? పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు? అది ఎప్పుడు ముగియవచ్చు? పథకాన్ని ఎక్కడ ప్రారంభించారు?.. వీటన్నిటి వివరాలు తెలుసుకుని గుర్తుంచుకోవాలి.

■ **కచ్చితంగా జవాబు ఊహించే సామర్థ్యంపై దృష్టి:** ఊహించి రాయటం, కచ్చితంగా రాయటం.. ఇవి పరస్పర విరుద్ధమైన పదాలు. కానీ సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఇవి చాలా ముఖ్యమైనవి. బాగా కృషిచేసిన చాలామంది అభ్యర్థులు అన్ని ప్రశ్నలకూ కచ్చితమైన సమాధానాలనే రాయగలుగుతారు. ఈ పరిస్థితుల్లో కటాఫ్ మార్కును చేరుకోవడం, చేరుకోకపోవడం అనేది 'కచ్చితమైన సమాధానాలు ఊహించడం' (యాక్యురేట్ గెసెస్) మీదే ఆధారపడివుంటుంది. దీనికి సాధన ఎంతో అవసరం. కాబట్టి వీలైనంత ఎక్కువగా సాధన చేస్తూనే ఉండాలి.

■ **ఓఎంఆర్ షీట్ల సాధన:** చాలామంది అభ్యర్థులు ఓఎంఆర్ షీట్లపై ప్రాక్టీస్‌ను అశ్రద్ధ చేస్తారు. కానీ ఇది చాలా ముఖ్యం. ఒక్కోసారి ఒక సమాధానాన్ని వదిలిపెట్టి మరోదానికి వెళతారు. అలాంటప్పుడే చాలా జాగ్రత్తగా ఉండాలి. తప్పు వరసలోని వృత్తాన్ని నింపకూడదు. ప్రశ్నల బుక్‌లెట్‌లో మొదట అన్ని ప్రశ్నలకూ సమాధానాలు మార్క్ చేసి.. వాటన్నిటినీ చివర్లో ఓఎంఆర్ షీట్‌పై కాపీ చేస్తే.. ఇలాంటి పొరపాటు జరుగుతుంటుంది. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలి.

■ **పేపర్–2పై నిర్లక్ష్యం వద్దు:** అర్హతను నిర్ణయించేది పేపర్-2నే కాబట్టి దాన్ని అసలు నిర్లక్ష్యం చేయకూడదు. క్వాంట్ అండ్ రీజనింగ్ పార్ట్‌లో మీకు పట్టు ఉన్నట్లయితే రెండేసి పాత సంవత్సరాల ప్రశ్నపత్రాలకు సమాధానాలు రాయండి. అప్పుడు పేపర్ మీద మీకు అవగాహన ఏర్పడుతుంది. మ్యాథ్స్ ప్రశ్నలను ముందుగా రాసి.. తర్వాత ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ సమాధానాలను రాయాలని గుర్తుంచుకోండి.

– వి.గోపాలకృష్ణ,
డైరెక్టర్, బ్రెయిన్ ట్రీ

పేపర్-I సమగ్ర ప్రశ్నపత్రాల సాధన

నాణ్యమైన ఆరు సమగ్ర ప్రశ్నపత్రాలను తీసుకుని శ్రద్ధగా సాధన చేయాలి. అయితే సబ్జెక్టువారీగా పేపర్లు తీసుకుని సాధన చేయడానికి ఇది తగిన సమయం కాదు. ప్రశ్నపత్రాలకు సమాధానాలు రాసేటప్పుడు పాటించాల్సినవి:

- హార్డ్‌కాపీ రూపంలోనే పరీక్ష రాయాలి. ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుంటే అవసరమైతే ప్రింటవుట్ తీసుకోవాలి. ఆన్‌లైన్‌లో సమాధానాలు రాయొద్దు.
- సివిల్స్ పరీక్ష రాయబోయే సమయంలోనే ఈ సమగ్ర ప్రశ్నపత్రాలను సాధన చేయడానికి ప్రయత్నించండి. పరీక్ష సమయం 9.30 గంటలు అనుకుంటే మీరు ప్రతిరోజూ అదే సమయానికి ప్రశ్నపత్రాలను సాధన చేయాలి. ఈ సాధన పరీక్ష సమయంలో ఉపయోగపడుతుంది.
- పరీక్ష ప్రారంభించిన తర్వాత విరామం తీసుకోకూడదు. ఒకసారి మొదలుపెడితే దాన్ని పూర్తిచేయాల్సిందే. ఇతర విషయాల మీదకు మనసు మళ్లి కాసింత విరామం తీసుకోవాలని అనిపించొచ్చు. కానీ వాటన్నింటినీ పక్కన పెట్టి పరీక్షను ముగించాలి. రాయడం పూర్తవగానే సాధించిన స్కోరును చూసుకోవాలి.

- పరీక్షలు రాయడం పూర్తయిన తర్వాత రాసిన తీరును విశ్లేషించుకోవాలి. ఓ పట్టిక రూపంలో విశ్లేషించుకుంటే సులువుగా ఉంటుంది. (సిలబస్ అంశం, ప్రశ్నలు, రాసినవాటిలో సరైనవి, తప్పు రాసినవి, రాయనివి.. ఈ అంశాలతో పట్టిక వేసుకోవచ్చు)
- రెండు అంతకంటే ఎక్కువ పేపర్లలో సిలబస్‌లోని ఒక అంశంలో క్రమం తప్పకుండా తక్కువ మార్కులు వస్తున్నట్లయితే ఆ అంశాన్ని శ్రద్ధగా పునశ్చరణ చేసుకోవాలి. ఆ అంశంలో వర్తమాన అంశాలు ఏమైనా ఉంటే వాటిని అనుసంధానించి చదువుకోవాలి.

ఏ పేపర్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి?

ఏపీ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ 2015, 2018ల్లో ఎస్‌జీటీ పేపర్ రాశాను. బీఈడీని ఇంగ్లిష్, సోషల్ స్టడీస్ కాంబినేషన్‌లో పూర్తిచేశాను. రాబోయే డీఎస్సీలో ఎస్‌జీటీ పేపర్ తోపాటు ఎస్ఏ ఇంగ్లిష్, ఎస్ఏ సోషల్ స్టడీస్ రాద్దామనుకుంటున్నాను. సిలబస్ ఎక్కువగా ఉన్నందున ఏ పేపర్‌కు ప్రాధాన్యం ఇస్తే మంచిది? – కె. మెస్సీ

■ మీ విద్యార్హతలు, గత ఉద్యోగానుభవం పూర్తి వివరాలు తెలియచేసి ఉంటే మీ సమస్యను విపులంగా చర్చించే అవకాశం ఉండేది. డీఎస్సీ రాసేముందు మీకు ఏ సబ్జెక్ట్‌పై పట్టు, ఆసక్తి ఉందో తెలుసుకోండి. డీఎస్సీలో ఇంగ్లిషు, సోషల్ స్టడీస్‌ల్లో ఏ సబ్జెక్ట్‌లో ఎక్కువ ఖాళీలున్నాయో, మీకేదైనా సామాజిక రిజర్వేషన్ ఉంటే ఆ కేటగిరీకి ఎన్ని ఉద్యోగాలున్నాయో అనేదాన్ని బట్టి సరైన నిర్ణయం తీసుకొని, ఆ సబ్జెక్ట్‌లో డీఎస్సీకి సన్నద్ధం కండి.



డీఎస్సీలో అన్ని సబ్జెక్ట్‌లకు సిలబస్ దాదాపు సమానంగానే ఉంటుంది. డీఎస్సీ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే నోటిఫికేషన్‌తో సంబంధం లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవండి. పోటీ పరీక్షల సన్నద్ధతకు, యూనివర్సిటీ పరీక్షల సన్నద్ధతకు చాలా తేడా ఉంటుంది. మార్కెట్‌లో దొరికే పోటీ పరీక్షల పుస్తకాలతో పాటు బీఈడీ కోర్సు పుస్తకాలను క్షుణ్ణంగా చదివి, సొంత నోట్సు తయారుచేసుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మే 25
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం ☛ internshala.com/i/5a794f

బిజినెస్ అనలిటిక్స్

సంస్థ: ఎం3 అవెన్యూ అసోసియేట్స్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: మే 23
అర్హతలు: డేటా అనలిటిక్స్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3c4342

కంటెంట్ రైటింగ్

సంస్థ: కెరియర్స్360
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మే 23
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం ☛ internshala.com/i/527434

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: ప్రెప్45 స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మే 23
అర్హతలు: కంటెంట్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఈమెయిల్ మార్కెటింగ్, ఫేస్‌బుక్ మార్కెటింగ్, గూగుల్ అనలిటిక్స్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/89865e

సపోర్ట్ అండ్ ట్రెయినింగ్

సంస్థ: ఇన్‌స్టిన్
స్టైపెండ్: నెలకు రూ.20,000-35,000
దరఖాస్తు గడువు: మే 25
అర్హతలు: సపోర్ట్ అండ్ ట్రెయినింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/b0ea46

ఏ ఆర్టికల్ ఎక్కడ?

ఉన్నవి మూడు పదాలే కానీ.. వీటిలో ఏ మాట ముందు ఏది ఎక్కడ వాడాలి అనేది చాలా ముఖ్యం. ఇంగ్లిష్ భాషలో Articlesకి సంబంధించిన నియమ నిబంధనలూ, నేర్చుకునే మెలకువలూ ఇప్పుడు తెలుసుకుందాం!

'A', 'An', 'The' అనే ఈ articles రెండు రకాలు. 1. Indefinite article 2. Definite article

Indefinite article: Sentenceలో subject గురించి నిర్దిష్ట సమాచారం ఇవ్వని article Indefinite article.

Eg: A, An .

వీటిని ఎక్కడ ఉపయోగించాలో, ఎక్కడ ఉపయోగించకూడదో సులువుగా నేర్చుకుందాం.

1) A, An అనేవి singular countable common noun ముందు ఉపయోగించాలి.

2) singular countable common noun పలికే సందర్భంలో మొట్టమొదటి అక్షరం అ ----- ఃః వరకు మధ్య ఉన్నట్లయితే ' an', క-----క్ష మధ్య గల అక్షరాల్లో మొదటి అక్షరం వస్తే' a' వాడాలని గుర్తుంచుకోండి.

an American (అమెరికన్)
an onion (ఆనియన్)
an igloo (ఇగ్లూ)
an eagle (ఈగల్)
an Iron box (ఐరన్‌బాక్స్)
an owl (ఔల్)
an umbrella (అంబ్రెల్లా)
an elephant (ఎలిఫెంట్)
a European (యూ)
a unique girl (యూ)
a uniform (యూ)
a one legged girl (వ)

an LLB student (ఎల్ఎల్‌బీ స్టూడెంట్)
an MLA (ఎమ్మెల్యే)
an NRI girl (ఎన్ఆర్ఐ గర్ల్)
an RMP doctor (ఆర్ఎంపీ డాక్టర్)
an X-ray (ఎక్స్‌రే)
an SI student (ఎస్సై స్టూడెంట్)

H silent (in the beginning)

an hour (అ)
an honour (ఆ)
an heir (ఏ)
an honest man (ఆ)

Definite article

Sentenceలో subject గురించి 'ఫలానా' అంటూ నిర్దిష్టంగా సమాచారాన్నిచ్చేది Definite article.

The అనే definite article కింది వాటిముందు వాడతాం.

1. Rivers (నదులు): The Godavari
2. Seas (సముద్రాలు): The Red sea
3. Oceans (మహా సముద్రాలు): The Pacific Ocean
4. Ranges of Mountains (పర్వతశ్రేణులు): The Himalayas
5. Canals (కాలువలు): The Panama Canal
6. Historical buildings (చారిత్రక నిర్మాణాలు/కట్టడాలు): The Taj Mahal
7. Unique objects & Planets (విశిష్టమైనవి/గ్రహాలు): The Sun, The Moon
8. Directions (దిక్కులు): The East, The West
9. Islands (దీవులు): The West Indies
10. Designations (హోదాలు): The P.M.
11. Surnames (వంశం పేర్లు): The Tatas
12. Superlative degree of adjectives : The tallest
13. Holy books: The Ramayana, The Bible
14. News Papers (వార్తాపత్రికలు): The Hindu
15. Magazines: The Outlook
16. Ordinal numbers : The First, The Second
17. Waterfalls (జలపాతాల్లు): The Nayagara
18. Deserts (ఎడారులు): The Sahara desert
19. Musical Instruments (సంగీత వాద్య పరికరాలు): The Flute, The Veena
20. Trophies and cups (ట్రోఫీలు, కప్పులు): The World cup
21. Castes and Community (కులాలు): The Rajputs
22. Abbriviative type of countries: The USA, The UK, The USSR
23. Nationalities (జాతీయత): The Japanese
24. Wars, Revolutions (యుద్ధాలు, విప్లవాలు): The First World War, The Red Revolutions
25. Armed Forces (సైనిక దళాలు): The Army, The Navy, The Airforce
26. Political parties (రాజకీయ పార్టీలు): The BJP, The CPM
27. Inventions (ఆవిష్కరణలు): The Radio, The Television
28. Organisations : The UNO, The NATO
29. Awards, Rewards & Prizes : The Padmasri, The Nobel Prize
30. Physical positions (భౌతిక స్థలాలు): The Centre, The Top
31. Before the names of languages in the meaning of people (ప్రజలు అనే అర్థంలో language ముందు): The Telugu = తెలుగు ప్రజలు
32. ప్రజలు అనే అర్థంలో adjectives ముందు: The Poor = పేద ప్రజలు
33. Comparison అనేది రెండింటి మధ్య ఉన్నప్పుడు comparative degree of adjective వాడి దాని ముందు..: of the two sisters, Lavanya is the taller.
34. In comparisons (పోల్చే సందర్భంలో): Bombay is the Manchester of India (ఇక్కడ Bombay ను Manchester తో పోలుస్తున్నారు).

Articles వాడకూడని సందర్భాలు

1. Before proper Nouns
Murali, Hyderabad
2. Before Common Noun
Man is Mortal, Woman is Man's mate.
3. Before Abstract Noun
Love is blind, Knowledge is power.
4. Before Material Noun
Gold is costly, Iron is available
5. Before meal items
Tiffin, Lunch
6. Before Games
Cricket, Tennis
7. Before Languages
English, Telugu
8. Before singular peaks
Eg: Everest peak, Dodabetta Peak
9. Before uncountable Nouns
advice, information
10. Before little, few in the negative meaning.
Little sugar (hardly any = No sugar)

కేవీఆర్
డైరెక్టర్, కేవీఆర్ ఇంగ్లిష్ అకాడమీ

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎన్‌డీఏ అండ్ నేవల్ అకాడమీ ఎగ్జామ్

మొత్తం 395 ఖాళీలకు నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ (ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ) నోటిఫికేషన్ వెలువడింది. దీని ద్వారా త్రివిధ దళాల విభాగాల్లో 02-06-2024 నుంచి ప్రారంభమయ్యే 152వ కోర్సులో, 114వ ఇండియన్ నేవల్ అకాడమీ (ఐఎన్ఏసీ) కోర్సులో ప్రవేశాలు పొందవచ్చు.

అర్హత: ఆర్మీ వింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు ఏదైనా గ్రూపులో ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. ఎయిర్ ఫోర్స్, నేవీ పోస్టులకు 10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్ (ఇండియన్ నేవల్ అకాడమీ) ద్వారా దరఖాస్తు చేయాలనుకుంటే ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. దీంతోపాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి.

వయసు: అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు 02-01-2005 - 01-01-2008 మధ్య జన్మించాలి.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటెలిజెన్స్- పర్సనాలిటీ టెస్ట్, ఎస్ఎస్‌బీ టెస్ట్/ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టు తదితరాల ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.100 (ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది).

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: 06-06-2023 వరకు.

ఆన్‌లైన్ రాత పరీక్ష: 03-09-2023.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: అనంతపురం, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్.

వెబ్ సైట్: https://upsconline.nic.in/

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 349 ఖాళీలతో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ) ప్రకటన వెలువరించింది. డిగ్రీ పూర్తిచేసుకున్న అవివాహిత పురుషులు, మహిళలు జూన్ 6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

విద్యార్హత: మిలిటరీ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడెమీ పోస్టులకు ఏదైనా డిగ్రీ సరిపోతుంది. నేవల్ అకాడెమీ ఉద్యోగాలకు ఇంజినీరింగ్ వారు అర్హులు. ఎయిర్‌ఫోర్స్ పోస్టులకు డిగ్రీతోపాటు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివుండాలి. ఓటీఏ ఎస్ఎస్‌సీ నాన్ టెక్నికల్ పోస్టులకు మాత్రమే మహిళలు అర్హులు. చివరి సంవత్సరం పరీక్షలు రాసి, ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: ఇండియన్ మిలటరీ అకాడెమీ, నేవల్ అకాడెమీలకు జులై 2, 2000 - జులై 1, 2005 మధ్య జన్మించినవారు అర్హులు. ఎయిర్ ఫోర్స్ అకాడమీ పోస్టులకు జులై 2, 2000 - జులై 1, 2004 మధ్య జన్మించినవారు అర్హులు. ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ పోస్టులకు జులై 2, 1999 - జులై 1, 2005 మధ్య జన్మించాలి.

ఎంపిక: మొదటి దశలో రాతపరీక్ష, ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్ట్, ఇంటర్వ్యూ, వైద్య పరీక్షల ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు లేదు. మిగిలినవారు రూ.200 చెల్లించాలి.

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: 06-06-2023 వరకు.

పరీక్ష తేదీ: 03-09-2023.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, వరంగల్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం.

వెబ్‌సైట్: https://upsc.gov.in/

ప్రవేశాలు

అలీ యావర్ జంగ్ ఇన్‌స్టిట్యూట్‌లో..

ముంబయిలోని అలీ యావర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజేబిలిటీస్ (దివ్యాంగజన్) ముంబయిలో పాటు ఇతర ఏఎజేఎన్ఐఎస్‌హెచ్‌డీడీ క్యాంపస్‌లలో కింది డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా, డిప్లొమా ప్రోగ్రాముల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

క్యాంపస్‌లు: ముంబయి, కోల్‌కతా, సికింద్రాబాద్, జన్లా, భోపాల్.

1. ఎంఎస్సీ (అడియాలజీ): రెండేళ్లు
2. ఎంఎస్సీ (స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ): రెండేళ్లు
3. డిగ్రీ (అడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ): నాలుగేళ్లు
4. డిప్లొమా (హియరింగ్, లాంగ్వేజ్ అండ్ స్పీచ్): ఏడాది
5. ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపైర్‌మెంట్): రెండేళ్లు
6. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపైర్‌మెంట్): రెండేళ్లు
7. డీఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపైర్‌మెంట్): రెండేళ్లు
8. డిప్లొమా ఇన్ ఇండియన్ సైన్ లాంగ్వేజ్ ఇంటర్‌ప్రెటర్ కోర్సు: రెండేళ్లు
9. పీజీ డిప్లొమా ఇన్ ఆడిటరీ వెర్బల్ థెరపీ: ఏడాది
10. పీజీ డిప్లొమా ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ: ఏడాది
11. డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్స్): రెండేళ్లు
12. డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఇంటలెక్చువల్ డిజేబిలిటీ): రెండేళ్లు

అర్హత: కోర్సును అనుసరించి 10+2, డిగ్రీ, బీఈడీ.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30-06-2023.

ప్రవేశపరీక్ష నిర్వహణ: 08-07-2023, 15-07-2023, 30-07-2023.

వెబ్‌సైట్: https://www.ayjnihh.nic.in/

సీఎఫ్‌టీఆర్ఐ, మైసూరులో ఎంఎస్సీ

మైసూరులోని సీఎస్ఐఆర్- సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎఫ్‌టీఆర్ఐ) ఎంఎస్సీ (ఫుడ్ టెక్నాలజీ)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

మొత్తం సీట్లు: 34

అర్హత: కనీసం 55% మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ (సైన్స్/ అగ్రికల్చర్/ ఇంజినీరింగ్/ టెక్నాలజీ).

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగు లకు రూ.1000; ఇతరులకు రూ.2000.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 22-06-2023.

అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 12-07-2023.

ప్రవేశ పరీక్ష తేదీ: 23-07-2023.

వెబ్‌సైట్: https://www.cftri.res.in/